క్లుప్తంగా

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి



పమిడిముక్కల: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నియోజవవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. కపిలేశ్వరపురం గ్రామంలో రూ.10 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన పద్మశ్రీ ఇండస్ట్రీని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఎండీ వేణు, కృష్ణాపురం డీసీ చైర్మన్ నాదెళ్ల సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, నరేంద్ర పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి వితరణ



గుడివాడ టౌన్ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు భక్తులు వితరణ అందజేసినట్లు ఆలయ ఈఓ వై. శ్రీనివాసరావు తెలిపారు. గురువారం హైదరాబాద్‌కు చెందిన చలసాని వివేకానంద్-చంద్రావతి దంపతులు రూ. 10,116 లు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలకవర్గం చైర్మన్ ఎస్. రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలు



గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో దసరా నవరాత్రులను పురస్కరించుకుని ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. మచిలీపట్నం సాంస్కృతిక విభాగం వారిచే శ్రీ కృష్ణ రాయభారం (పడకసీను)ప్రదర్శన, శ్రీ సత్యహరిశ్చంద్ర (కాటిసీను) ప్రదర్శనలు అలరించాయి.

ప్రతిభకు పురస్కారాలు



పామర్రు: ఉత్తమ ప్రతిభావంతులను గుర్తించి వారికి పురస్కారాలను అందజేయటం అభినందనీయమని పామర్రు సీఐ సుభాకర్ పేర్కొన్నారు. పద్మశ్రీ ఘంటసాల-ఎన్టీఆర్ స్మారక సంగీత కళాపీఠం వారిచే ఎన్టీఆర్ ప్రతిభా పురస్కారాలను ఆయన శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పూటుకూరి జశ్వంత్ సాయి, ముంగండ భాగ్య సంతోష్ ఉత్తమ ప్రతిభ కనబర్చి చార్టర్డ్ ఎకౌంట్స్(సీఏ)ను ఉత్తీర్ణత సాధించడం ప్రశంసనీయమన్నారు. కళాపీఠం ఆధ్వర్యంలో వీరిని సత్కరించి, ప్రతిభా పురస్కారాలను అందజేసినట్లు పేర్కొన్నారు. కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకటమురళీకృష్ణ పాల్గొన్నారు.

మూడో విడత రీసర్వే ప్రారంభం



నందివాడ: మండలంలోని శ్రీనివాసపురం, జనార్దనపురం గ్రామాల్లో మూడో విడత రీ సర్వేను శుక్రవారం ప్రారంభించినట్లు తహసీల్దార్ గురుమూర్తిరెడ్డి తెలిపారు. ఈ రెండు గ్రామాల రైతులు రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ రోహేలమ్మ, మండల సర్వేయర్ ఫణి కుమార్, విలేజ్ సర్వేయర్ మహేంద్ర శ్యాం, వీఆర్వోలు శేఖర్ సాయిరెడ్డి, పవన్ కుమార్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

అన్నసమారాధన



ముదినేపల్లి రూరల్: దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని వాడవల్లి దళితవాడలో గురువారం అన్నసమారాధన జరిగింది. అమ్మవారి విగ్రహానికి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పూజ చేసి సమారాధన ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మోట్రు ఏసుబాబు, నాయకులు సాక్షి సాయి బాబు, దూసనపూడి ప్రవరదాసు, బొర్రా శ్రీహరి దాసు, బొమ్మిడిశెట్టి బెనర్జీ, ఫణీంద్ర, ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగన్మాతా.. కరుణించమ్మా..



వేమవరంలో కలశాలను ఊరేగిస్తున్న ఈఓ కొండలరావు, చైర్మన్ మోహన్



కొతవరంలో అపరచండికి పూజలు చేస్తున్న గౌతమేశ్వరరావు



గుడివాడ భీమేశ్వర స్వామి ఆలయంలో పూలతో అలంకరించిన అమ్మవారు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఘనంగా ముగిశాయి. ఉత్సవాలు ప్రారంభం నుంచి వివిధ ఆలయాల్లో గురువారం వరకు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు గురువారం ముగిశాయి. శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, విజయప్రాప్తికి శ్రీ లలితా, రుద్ర హవనాలు జరిగాయి. దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చామంతులపై శయనించిన అపరచండి

గుడ్లవల్లేరు: దసరా ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని కొతవరం శ్రీ గౌతమేశ్వరాలయంలో అమ్మవారు చామంతుల శయ్యపై పవళించిన పార్వతీ దేవిగా భక్తుల నుంచి పూజలందుకున్నారు. అమ్మవారిని అలంకార సామ్రాట్ అంబా గౌతమేశ్వరరావు, సాయి అలంకరించి, భక్తుల మెప్పు పొందారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘనంగా ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

గుడివాడలో..

గుడివాడ టౌన్ : మండలంలో దసరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శరన్నవరాత్రి ముగింపును పురస్కరించుకుని స్థానిక బంటుమిల్లి రోడ్డులోని భీమేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారిని పూలతో అలంకరించి భక్తుల దర్శనానికి ఉంచారు.

పుష్పశయన అలంకరణలో శ్యామలాంబ

కై కలూరు: దేవీ శరన్నవరాత్రులు శుక్రవారంతో ముగిశాయి. చివరి రోజు కైకలూరు శ్యామలాంబ, కన్యకాపరమేశ్వరీ అమ్మవార్లు పుష్పశయన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయదశమి రోజున గురువారం లోకుమూడిగరువు దత్తాశ్రమంలో అమ్మవారు మహిషాసురమర్దని, ఆటపాక, గోనెపాడు గ్రామాల్లో అమ్మవారు రాజరాజేశ్వరీదేవీ అవతారాల్లో దర్శనమిచ్చారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కలిదిండి మండలం కోరుకొల్లు, సానారుద్రవరం, కై కలూరు మండలం ఆటపాక రామాలయంలో నిర్వహించిన పూజల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

శాకంబరీ దేవిగా దుర్గాదేవి

కూచిపూడి(మొవ్వ): కూచిపూడి అగ్రహారంలోని రెండో వార్డులో పసుమర్తి వారి బజారులో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. భవానీ దీక్షతో భాగవతుల శ్రీ నాగమణి పూజల నడుమ కొనసాగుతున్న ఈ వేడుకలను తిలకించటానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరవుతున్నారు.

అమ్మవారికి ఊంజల్ సేవ

గుడ్లవల్లేరు: దసరా నవరాత్రులను పురస్కరించుకుని మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అమ్మవారికి ఊంజల్ సేవను నిర్వహించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకటకృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

పామర్రులో..

పామర్రు: దేవీ శరన్నరాత్రులలో చివరి రోజు విజయ దశమిని పురస్కరించుకుని గురువారం పలు ఆలయాల్లో ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగింపు చేశారు. స్థానిక విష్ణాలయం, సోమేశ్వర స్వామి, అంకమ్మ తల్లి ఆలయాల్లోని ఉత్సవమూర్తులను ఊరేగించారు. స్థానిక జమ్మి చెట్టు వద్ద శమీ వృక్షానికి విశేషంగా పూజాధికాలను చేశారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు వరదా అప్పారావు, కోటి పాండురంగారావు, మేకా పేరయ్య పాల్గొన్నారు.

- జమీదగ్గుమిల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం స్వామివార్లను గ్రామంలో ఊరేగింపు చేశారు.



కలిదిండి మండలం కోరుకొల్లు రామాలయంలో పూజలు చేస్తున్న డీఎన్నార్ దంపతులు



కూచిపూడిలో శాకంబరీ దేవిగా అమ్మవారు



పామర్రులో ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం

అమ్మవారి ఊరేగింపునకు భారీ బందోబస్తు

కై కలూరు: స్థానిక వైఎస్సార్ కాలనీలో దసరా మహోత్సవాల సందర్భంగా కనకదుర్గామాత ఊరేగింపునకు టౌన్ ఎస్ఐ డి.వెంకట్‌కుమార్ భారీ బందోబస్తు కల్పించారు. గత నెల 5న వినాయక నిమజ్జనం ఊరేగింపులో దానిగూడెంలో ఇరువురు దళిత యువకులపై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. ఈ నేపథ్యంలో అమ్మవారి ఊరేగింపు ఇక్కడ రహదారి గుండా వెళ్ళడంతో జాగ్రత్తలు తీసుకున్నారు. కైకలూరు నుంచి అమ్మవారి ఊరేగింపుగా వెళ్ళిన విగ్రహాన్ని వింజరం లాకుల వద్ద నిమజ్జనం చేశారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



కైకలూరు వైఎస్సార్ కాలనీ రామాలయం వద్ద పోలీసు బందోబస్తు

ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలి

ఉయ్యూరు: విద్యార్థులు ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని ఎన్‌సీసీ మచిలీపట్నం 16(ఎ) బెటాలియన్ అడ్మిస్ట్రేషన్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ కన్నన్ సూచించారు. గాంధీ జయంతి సందర్భంగా ఉయ్యూరు విశ్వశాంతి విద్యాసంస్థల్లో స్వచ్ఛతా సేవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత దేశభక్తి భావం, జాతీయ సమైక్యత, ఐక్యత, అభివృద్ధి, క్రమశిక్షణ, దేశ రక్షణ అంశాల్లో అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కె.పద్మజావాణి, ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జయదేవ్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో ఎన్‌సీసీ బృందం

వెంటేశ్వరుని సన్నిధిలో ఉత్సవాలు



వెంకటేశ్వరునికి చక్రస్నానం చేయిస్తున్న వేద పండితులు



భక్తులకు అన్నసమారాధన

గుడ్లవల్లేరు: మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దసరా నవరాత్రులను కనులపండువగా నిర్వహించారు. వెంకటేశ్వరునికి వేద మంత్రోచ్చరణ నడుమ వేద పండితులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారిని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులకు భారీ అన్నసమారాధన చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాలను స్వీకరించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చే స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణ

కంకిపాడు: శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం గోసాల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ నుంచి కంకిపాడులోని పావన్ గాయత్రి ధ్యాన మందిరంలో ఉచిత యోగా శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు యోగాచార్యులు నేరెళ్ల తులసీకృష్ణ, కొక్కిలిగడ్డ వెంకటకృష్ణ శుక్రవారం తెలిపారు. ప్రతి రోజూ ఉదయం ఐదు నుంచి ఏడు గంటల వరకు 28 రోజుల పాటు శిక్షణ ఉంటుందని చెప్పారు. ప్రజలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చిన కేంద్ర ప్రభుత్వం

పామర్రు: కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువకు తిలోదకాలిస్తూ, ప్రజా స్వామ్యాన్ని అవమానిస్తూ ప్రజల ఓట్లను అన్యాయంగా దోచుకుంటోందని ఏపీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త మొవ్వ మోహన్‌రావు అన్నారు. స్థానిక శివరామ కాంప్లెక్స్ నుంచి 'ఓట్ ఛోర్ గద్దె ఛోడ్' అనే కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ, కరపత్రాల పంపిణీ చేస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల ముందు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన వివరాలు బహిరంగ పరచాలన్నారు. ఏఐసీసీ సభ్యులు ధనేకుల మురళీమోహన్‌రావు, గొల్ల కృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కూచిపూడి రైతుబజార్‌కు స్వచ్ఛభారత్ అవార్డు

కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలం కూచిపూడి రైతుబజార్‌కు రాష్ట్ర స్థాయి స్వచ్ఛభారత్ అవార్డు లభించింది. ఈ విషయాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రకటించారు. జిల్లాలో నాలుగు సంస్థలకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించగా అందులో కూచిపూడి గ్రామానికి ఒకటి లభించింది. అలాగే మొవ్వ మండలంలోని కాజ ప్రభుత్వ ఆయుష్ (ఆయుర్వేద) వైద్యాలయం జిల్లా స్థాయిలో స్వచ్ఛభారత్ అవార్డుకు ఎంపికైంది.

నిబంధనలకు అనుగుణంగా ఫ్యాక్టరీని నిర్వహించాలి

కురుమద్దాలి(పామర్రు): ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆక్వా ఫ్యాక్టరీ నిర్వహణ ఉండాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మండలంలోని కురుమద్దాలిలోని జీఎస్ఆర్ ఆక్వా ఫ్యాక్టరీని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రకాల వసతులతో స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొనరాజు వెంకటేశ్వరరావు, జీఎస్ఆర్ ఆక్వా ఫ్యాక్టరీ యజమాని సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సంబరం చూసేందుకు వచ్చిన వ్యక్తిపై దాడి

మండవల్లి: పెరికెగూడెంలో దసరా నవరాత్రుల సందర్భంగా బేతాళ సంబరం చూసేందుకు వచ్చిన వ్యక్తిపై దాడి చేసిన ఘటన ఇది. ఈ నెల 2న ఆరుగొలను నుంచి వచ్చిన గణేష్ సంబరం పూర్తి కాగానే తిరిగి తన గ్రామం వెళ్లడానికి సెంటర్‌కు వచ్చాడు. గ్రామానికి చెందిన పెరుమాల నరేంద్రబాబు, పిండి కర్ణబాబు కొంతమందితో కలిసి గణేష్‌పై దాడి చేశారు. చికిత్స నిమిత్తం గణేష్‌ను కైకలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

నూతన రేషన్ డిపోలు ప్రారంభం

ముదినేపల్లి రూరల్ మండలంలోని సింగరాయపాలెం, వణుదుర్రు గ్రామాల్లో నూతనంగా రేషన్ డిపోలను శుక్రవారం ప్రారంభించారు. ఈ డిపోలను టీడీపీ నాయకులు చల్లగుల్ల శోభనాద్రి చౌదరి, ఈడ్పుగంటి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యవసరాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా జనాభా ఆధారంగా నూతన డిపోలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

సమగ్ర సాధికారతకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ముదినేపల్లి రూరల్: సుస్థిర అభివృద్ధితో గ్రామ పంచాయతీల సమగ్ర సాధికారతకు కృషి చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ముదినేపల్లి, మండవల్లి మండలాలకు చెందిన కార్యదర్శులకు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఎంపీడీఓ వై.రామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీల్లోని అభివృద్ధి ప్రణాళికతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పాత్రలను వివరించారు. ప్రజలకు మౌలిక అవసరాలు, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. గ్రామాలలో విద్య, వైద్యం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరారు.

వరదలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



వరద ముంపునకు గురైన పంటలను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పమిడిముక్కల: వరద ముంపునకు గురై పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఐనపూరు, లంకపల్లి గ్రామాల్లో కృష్ణానది వరద ముంపునకు గురైన వాణిజ్య, ఉద్యాన పంటలను శుక్రవారం వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ సభ్యుడు గుర్విందపల్లి వంశీ, జిల్లా వలంటీర్ విభాగం అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్కెపూడి బుజ్జి, నియోజకవర్గ రైతు, మైనార్టీ విభాగం అధ్యక్షులు మర్రి బాబూరావు, అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. నీట మునిగి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

విద్యార్థుల్లో మేధోశక్తిని వెలికి తీసేందుకే బాలోత్సవం



బ్రోచర్లను ఆవిష్కరించిన ఎంఈఓ, అధికారులు

గుడివాడరూరల్: విద్యార్థుల్లో ఉన్న మేధోశక్తిని వెలికి తీసేందుకు గుడివాడ బాలోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ అధికారి-2 బి.బాలాజీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంఈఓ ఆఫీస్‌లో శుక్రవారం గుడివాడ బాలోత్సవం బ్రోచర్లను అధికారులతో కలసి ఆయన ఆవిష్కరించారు. బాలోత్సవం అధ్యక్షుడు సనకా సుబ్బారావు ఆధ్వర్యంలో ఈనెల 25,26 తేదీల్లో రాజేంద్రనగర్‌లోని విశ్వభారతి ఇంగ్లిస్ మీడియం స్కూల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పలు రకాలైన చిత్రలేఖనం, వ్యాసరచన, సాంస్కృతిక తదితర అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు మాదాల వెంకటేశ్వరరావు, నాయకుడు ఆర్సీపీ రెడ్డి పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గుదలపై అవగాహన





గుడ్లవల్లేరులో జీఎస్టీ తగ్గుదలపై అవగాహన, గుడివాడ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రాము, అధికారులు

గుడ్లవల్లేరు: స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద గుడివాడ డెప్యూటీ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో వ్యవసాయాధికారి ఎల్.సునీల్, ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రైతులకు వ్యవసాయ పరికరాలపై 28% ఉన్న జీఎస్టీని 18% తగ్గించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడరూరల్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల వ్యవసాయశాఖ పరికరాలపై జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ మార్కెట్ యార్డ్‌లో జీఎస్టీ తగ్గింపు వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించేందుకు వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో శుక్రవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ ఎన్‌సీహెచ్ నరసింహారావు, అగ్రికల్చరల్ జిల్లా డీడీ మనోహర్ రావు, వ్యవసాయశాఖ ఏడీఏ కవిత, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్ పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి



గుడివాడలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు తదితరులు



పామర్రులో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలో వైఎస్సార్ సీపీ నాయకులు



కైకలూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న డీఎన్నార్, నాయకులు



కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

గుడివాడ టౌన్ : మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమిషనర్ ఎస్. మనోహర్ పేర్కొన్నారు. గాంధి జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పలువురు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎన్టీఆర్ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గాంధీకి నివాళులర్పించారు. అనంతరం స్థానిక మెయిన్ రోడ్డులోని భారత్ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్, ప్రెసిడెంట్ ఎల్ఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో గురువారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె కస్తూరి, ఎంపీటీసీ సభ్యులు టీ శ్రీనివాసరావు, కె నాగమల్లేశ్వరరావు, నియోజకవర్గ స్థాయి యూత్ వింగ్ అధ్యక్షుడు ఆరుమళ్ల భగవంత్ కుమార్, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, కూసం పెద వెంకటరెడ్డి, నవుడు సింహాచలం, నత్తా రవి, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: గాంధీ జయంతిని గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎ.సత్యనారాయణ, వి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండవల్లి గాంధీ సేవాశ్రమం, పంచాయతీ కార్యాలయం తదితర కార్యాలయాల్లో గురువారం గాంధీ జయంతి నిర్వహించారు. స్థానిక గాంధీ సేవాశ్రమంలో ఎండోమెంట్స్ కార్యనిర్వాహణాధికారి(ఈఓ) కే.దివ్యశ్రీ జెండా ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్ బాబు, కూటమి నాయకులు సత్తిబాబు పాల్గొన్నారు.

జాతిపిత అడుగుజాడల్లో నడవాలి

కై కలూరు: గాంధీ సూచించిన మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు పార్టీ కార్యాలయంలో గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎండి.గాలిబ్ బాబు, జిల్లా ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగ అధ్యక్షుడు వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాము, వివిధ హోదాల నాయకులు సమయం అంజి, పెంటా అనిల్ కుమార్ పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

కైకలూరు: మహాత్మాగాంధీ జయంతిని కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఎంపీపీ అడవి కృష్ణ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు మంగినేని రామకృష్ణ, వెంకట నరసమ్మ, ఎంపీడీఓ రాజాబాబు, డెప్యూటీ ఎంపీడీఓ అప్పారావు, కూటమి నేతలు పాల్గొన్నారు.